మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి

కరీమాబాద్, ఏప్రిల్ 30: అక్రమ కేసులకు భయపడొద్దని, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవిని పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో మంగళవారం ఉర్సులోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, నాయకులు గందె నవీన్, కోరె కృష్ణ ఉన్నారు.

నేటి రోడ్‌షోను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 30 : మానుకోటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం సాయంత్రం నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించేందుకు ఆయన ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఏసీబీ కోర్టు ప్రధాన పరిపాలనాధికారిగా జగన్నాథం

వరంగల్ లీగల్, ఏప్రిల్ 30 : వరంగల్ ఏసీబీ ప్రత్యేక కోర్టుకు ప్రధాన పరిపాలనాధికారిగా కుమ్మరి జగన్నాథం నియమితులయ్యారు. హనుమకొండకు చెందిన జగన్నాథం తెలంగాణ న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక సంవత్సరాలు సేవలందించారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయస్థానం పరిపాలనాధికారి జగన్నాథంను ఏసీబీ కోర్టుకు బదిలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఫ్లెక్సీతో నిరసన

ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

గిర్మాజీపేట, ఏప్రిల్ 30: వరంగల్ 26వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ బాలిన సురేశ్ తమకు ఇవ్వాల్సిన రూ. 4.40 లక్షల చిట్టీ డబ్బులను ఇప్పించి ఆదుకోవాలని బాధితుడు తంగెళ్ల పల్లి కిషన్ కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖకు లేఖ రాశాడు. ఆ లేఖను ఫ్లెక్సీగా ముద్రించి విశ్వకర్మవీధిలో ఏర్పాటు చేశాడు. కార్పొరేటర్ సురేశ్ దంపతులు చిట్టీల పేరుతో మోసం చేయడంతో 130 కుటుంబాలు వీధిన పడ్డాయని కిషన్ లేఖలో పేర్కొన్నాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, POLALA SRUJANA, W/o. POLALA MANORANJAN, R/o. H.No. 1-7-1229, Road No.3, Advocates Colony, Hanamkonda-506001, T.S. Have Changed My Surname to KOTA SRUJANA and solemnly declare.
NTW-00

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

- 1,900 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 247 సమస్యాత్మక సెంటర్ల గుర్తింపు
- 1,309 కేంద్రాల్లో లైవ్ వెబ్‌కాస్టింగ్
- వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఆర్వో ప్రావీణ్య

వరంగల్, ఏప్రిల్ 30 (నమస్తేతెలంగాణ): కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత, పారదర్శక వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య చెప్పారు. వరంగల్ కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయని, వారికి గుర్తులు కూడా కేటాయించామని ప్రావీణ్య వెల్లడించారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు బరిలో నిలిచారన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 1900 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి సెంటర్‌లో మూడు ఈవీఎంలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్వో తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 18,24,466 ఓటర్లు, 1,026 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. దివ్యాంగులు సౌకర్యవంతంగా ఓటు వేసేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. దీనికి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో ప్రావీణ్య

తోడు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో యువ, దివ్యాంగ, మహిళల కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ప్రావీణ్య వివరించారు. 1309 పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్, 397 కేంద్రాల బయట సీసీటీవీ కవరేజ్, 497 మంది మైక్రో అబ్జర్వర్లు, అధిక భద్రత సిబ్బంది నియామకంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

8,685 మంది పోలింగ్ సిబ్బంది

ఈ నెల 13న జరుగనున్న పోలింగ్‌కు సుమారు 8,685 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించామని కలెక్టర్ అన్నారు. ఇప్పటి వరకు రూ. 6,33,31,072 విలువైన నగదు, బంగారం, గంజాయి, లిక్కర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. 385 మందిపై ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశామన్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయగా 1950 టోల్‌ఫ్రీ నంబర్‌కు 143 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. అలాగే, సీ విజిల్ ద్వారా 41, సోషల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 1, రాతపూర్వకంగా 3, ఎన్‌జీఎస్ పోర్టల్ ద్వారా మొత్తం 817 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.

ఎనుమాములలో కౌంటింగ్

ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందినవి జనగామలో, భూపాలపల్లికి చెందినవి భూపాలపల్లి జిల్లాకేంద్రంలో, హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ సెగ్మెంట్లు, వరంగల్ జిల్లాలోని తూర్పు, వర్ధన్నపేట డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు ఎనుమాముల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ కోసం జూన్ 3న ఏనుమాముల మార్కెట్ యార్డులోని 17, 18, 19 నంబర్ల గోడౌన్లలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రావీణ్య వెల్లడించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారని చెప్పారు. సమావేశంలో సహాయ ఆర్వో, డీఆర్వో శ్రీనివాస్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకుడు విశ్వన్నారాయణ, వరంగల్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చెన్నారావుపేట, ఏప్రిల్ 30: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన జిల్లాలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి తన తల్లి విజయను బైక్‌పై ఎక్కించుకొని నెక్కొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అమీనాబాద్ శివారులో కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి పడిపోయారు. దీంతో విజయ అక్కడికక్కడే మృతి చెందగా చెన్నారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నర్సంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై అరుణకుమార్ తెలిపారు.

మనస్తాపంతో సివిల్ ఇంజినీర్ ఆత్మహత్య

గిర్మాజీపేట, ఏప్రిల్ 30: భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో మనస్తాపం చెందిన వరంగల్ నిట్‌లో పని చేస్తున్న జూనియర్ సివిల్ ఇంజినీర్ మంగళవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీస్ అధికారి రాజు తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్‌కు చెందిన హిమాన్షుగుప్తా(33) కాజీపేట-వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న శాయంపేట రైల్వేగేట్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వేట్రాక్ పక్కన హోండా యాక్టివా ఉండగా, దాని ఆధారంగా అతడి బంధువులకు సమాచారమిచ్చి శవాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు రాజు వెల్లడించారు.

ఇద్దరు వాహన దొంగల అరెస్టు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 30 : వరంగల్ పరిసర ప్రాంతాల్లో ఆటోలు, బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మట్టెవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ వివరాలు వెల్లడించారు. వరంగల్ కొత్తవాడ, తుమ్మలకుంటకు చెందిన మహ్మద్ సాదిక్, కొంక కిరణ్, గున్న అలియాస్ రాకేశ్ మద్యం, జల్సాలకు అలవాటు పడి పార్కింగ్ చేసిన ఆటోలు, బైక్‌లను టార్గెట్ చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. మంగళవారం పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో సాదిక్, కిరణ్ పట్టుబడగా రాకేశ్ పారిపోయాడు. వీరి నుంచి మూడు ఆటోలు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, ఎస్సై కుమార్, లచ్చయ్య, ఏఎస్సై చంద్రమౌళి, కానిస్టేబుళ్లు హరికాంత్, అలీ, తిరుపతిని ఏసీపీ అభినందించారు.

పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్ట్‌మార్టం

వేలేరు, ఏప్రిల్ 30 : యువతి అనుమానస్పద స్థితిలో మృతి చెందగా, హత్య లేక ఆత్మహత్య అనే విషయం తేల్చడానికి పోలీసులు పూడ్చిన శవాన్ని బయటకు తీసి పోస్ట్‌మార్టం నిర్వహించారు. పీచర గ్రామ శివారు తండా వావిలకుంటలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వావిలాలకుంట తండాకు చెందిన బానోత్ నారాయణ కుమార్తె శిరీష(20) హనుమకొండలో హాస్టల్ ఉంటూ డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. సెలవులకు ఇంటికి వచ్చిన శిరీష ఈ నెల 25న ఉదయం తన ఇంట్లో గడ్డి మందు తాగింది. స్థానికులు చికిత్స కోసం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. విషయాన్ని పోలీసులకు చెప్పకుండానే మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. శిరీష మృతిపై అనుమానాలు వ్యక్తం కావడంతో విలేజ్ కానిస్టేబుల్ వీరన్న ఈ నెల 28న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు మంగళవారం శిరీష మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి మళ్లీ పూడ్చిపెట్టారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్ ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడిస్తామని కాజీపేట ఏసీపీ తిరుమల్, ఎస్సై హరిత తెలిపారు. ధర్మసాగర్ సీఐ మహేందర్, తహసీల్దార్ హెచ్ కొమి పాల్గొన్నారు.

పిల్లల ఉన్నత విద్య కోసం చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న వంశీరెడ్డి

మడికొండ, ఏప్రిల్ 30 : క్వాడ్రంట్ ఐటీ కంపెనీ అధినేత బాధిత కుటుంబానికి చేయూతనిచ్చాడు. హనుమకొండ జిల్లా మడికొండ ఐటీ పార్కులోని క్వాడ్రంట్ ఐటీ కంపెనీలో యా దాద్రి జిల్లా నారాయణపురం మండలం కొతులాపురం గ్రామానికి చెందిన అనుగు భూపాల్‌రెడ్డి పనిచేస్తున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అచేతన స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న కంపెనీ వ్యవస్థాపకుడు, వంశీరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ వంశీరెడ్డి తన సహచరులైన రామ్ డల్లాస్ గ్రూప్ ప్రవీణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, విశ్వ, మల్లికార్జున్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, వంశీ మల్గిరెడ్డితో కలిసి రూ.3.53 లక్షలు ఆర్థికసాయం అందజేశారు. భూపాల్‌రెడ్డి కుమారులు రామ్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి ఉన్నత చదువుల కోసం ఈ డబ్బు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

సుబేదారి, ఏప్రిల్ 30 : కేయూసీ జంక్షన్ వద్ద బైక్‌పై అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకెళ్తున్న హనుమకొండ గోపాల్‌పూర్‌కు చెందిన రవీందర్, హసన్‌పర్తికి చెందిన తిరుపతిని అరెస్ట్ చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని తెలిపారు. అక్రమంగా మద్యం రవాణా చేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రూ.6.5లక్షల సీజ్

హంటర్ రోడ్డులో వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో కారులో ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న కాంట్రాక్టర్ సతీశ్‌రెడ్డి నుంచి రూ.6.50లక్షల నగదు సీజ్ చేసినట్లు సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నగదును ఎన్నికల అధికారికి అందజేసినట్లు చెప్పారు.

కిడ్నాప్ కేసులో ఐదుగురు..

పరకాల, ఏప్రిల్ 30 : కిడ్నాపింగ్ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ రవిరాజు తెలిపారు. పట్టణానికి చెందిన వలిపిడి మధుసూదన్ తన వ్యాపార అవసరాల కోసం ఇంటి ఎదురుగా ఉండే చెను మల్ల సమ్మయ్య వద్ద 2016లో రూ.10లక్షలు అప్పు తీసుకున్నాడు. అనంతరం వడ్డీ, అసలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుండడంతో మధుసూదన్ నుంచి డబ్బు ఇప్పించాలని సమ్మయ్య రిపోర్టర్ కానుగంటి కరుణాకర్‌ను సంప్రదించాడు. రూ.50వేలకు ఒప్పందం కుదుర్చుకుని మేకల దిలీప్, బొచ్చు రమేశ్, దండ్రె వెంకటేశ్‌తో కలిసి మధుసూదన్‌ను అతడి షాపు నుంచి ఏప్రిల్ 22న బలవంతంగా కారులో ఎక్కించుకున్నారు. అనంతరం నడికూడ మండలం చౌటుపర్తి గుట్టల వద్దకు తీసుకెళ్లి బెదిరించి రూ.28లక్షలు అప్పుగా తీసుకున్నట్లు ప్రామిసరీ నోటు రాయించుకున్నారు. అనంతరం రెండు గంటల పాటు కారులోనే తిప్పి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వదిలేశారు. మధుసూదన్ భార్య సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కానుగంటి కరుణాకర్, పరకాలకు చెందిన మేకల దిలీప్, బొచ్చు రమేశ్, చెనుమల్ల సమ్మయ్య, చెనుమల్ల అనిల్‌ను అరెస్టు చేశారు.

పాలక పక్షాలకు పౌరుషం రుచి చూపించాలె..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, ఏప్రిల్ 30 : శుష్క వాగ్దానాలు, శూన్యపు హామీలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పెత్తనం చెలాయిస్తున్న పాలక పక్షాలకు లోక్‌సభ ఎన్నికల్లో పోరాటాల ఖిల్లా ఓరుగల్లు జిల్లా ప్రజల పౌరుషం రుచి చూపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వరంగల్ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ మంగళవారం బంధన్‌పల్లి, కొత్తూరు, సన్నూరు, వెంకటేశ్వరపల్లి, సూర్యతండా, అవుసుల కుంట తండా, పెర్కవేడు, మొరిపిరాల, శివ రామపురం(ఆర్‌అండ్‌ఆర్ కాలనీ), వాంకుడోతుతండా, పన్యానాయక్ తండా, పోతిరెడ్డిపల్లి, కిష్టాపురం, కాట్రపల్లి, బురహాన్‌పల్లి, కొండూరులో ఎర్రబెల్లి పర్యటించారు. పార్టీ గ్రామ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల మధ్య మతాలు, కులాలు, దేవుళ్ల పేర్లతో చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. రాష్ట్రంలో ఉన్న రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను అబద్ధాలతో కాలం గడుపుతున్నదని

కొత్తూరులో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఎద్దేవా చేశారు. ఆ పార్టీల మోసపూరిత వాగ్దానాలు, హామీలను నమ్మి మరోమారు గోసపడొద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, గారె నర్సయ్య, ఎండీ నయీం, కర్ర రవీందర్‌రెడ్డి, పూస మధు, కర్ర సరిత పాల్గొన్నారు. అనంతరం జేఈఈ ఫలితాల్లో కొత్తూరుకు చెందిన కొండా పృథ్వీరాజ్ ఆలిండియా స్థాయిలో 316 ర్యాంకు సాధించగా అతడిని ఎర్రబెల్లి అభినందించి రూ.10 వేల నగదు అందజేశారు. ఆయన వెంట దొమ్మాటి సుభాష్‌గౌడ్, కొండా భాస్కర్ ఉన్నారు.

ఆంధ్రా కోడలికి ఓటర్లు బుద్ధి చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నినాదాలు చేస్తున్న రాజయ్య, ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్

ఐనవోలు, ఏప్రిల్ 30 : ఆంధ్రా కోడలైన కడియం కావ్యకు తెలంగాణ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి, తెలంగాణ ఉద్యమ బిడ్డ, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గర్మిళ్లపల్లిలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అభ్యర్థితో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తల కష్టార్జితంతో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి పట్టిన పీడ శ్రీహరి రూపంలో విరగడైందన్నారు. సమావేశంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు సమ్మయ్య, ప్రేమ్‌దాసు, రాజు, హరికృష్ణ, అసిన్‌పాషా, భాస్కర్, కొమురయ్య, శంకర్, మహేందర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, లింగమూర్తి, కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేయొద్దు : గండ్ర జ్యోతి

కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ఓటేయొద్దని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని గట్టకానిపర్తి, కొత్తగట్టు సింగారం, మాందారి పేట గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందిందన్నారు. రూ. 500 గ్యాస్ పథకం ఎక్కడ అమలవుతుందో కాంగ్రెస్ నాయకులు చూపాలన్నారు. పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించి గ్యాస్ తీసుకుంటున్న వినియోగదారులు కాంగ్రెసుకు ఓటేయొద్దన్నారు. గ్యారెంటీలో ఒక్కటీ అమలు చేయకుండా మళ్లీ ఓట్లు ఎలా అడుగుతారన్నారు. కేసీఆర్ హయాంలో పదేళ్లలో ఎన్నడైనా పంటలు ఎండిపోయాయా అని ప్రశ్నించారు. బీజేపీ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను తరిమికొట్టాల్సిందే : మాజీ ఎమ్మెల్యే చల్లా

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఏప్రిల్ 30 : హామీల అమలును మరిచిన కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను గెలిపిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాల్లో రాష్ట్రాన్ని దేశానికే మార్గదర్శకంగా అభివృద్ధి చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాన్ని బొందపెట్టిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, మళ్లీ ఉపాధి కోసం వలసలు ప్రారంభమయ్యాయన్నారు. నీళ్లు లేక, కరెంటు లేక బీడు భూములు దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ సిలివేరు మొగిలి, నాయకులు మేడిపల్లి శోభన్, నేతాని శ్రీనివాస్‌రెడ్డి, గంట సమ్మిరెడ్డి, గురిజపల్లి ప్రకాశ్‌రావు, ఆముదాలపల్లి అశోక్, కోరె రమేశ్ పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్, బీఎస్పీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరగా, వీరికి మాజీ ఎమ్మెల్యే చల్లా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నుంచి బండి వెంకటేశ్, గందె అనిత, బీఎస్పీ మండలాధ్యక్షుడు పెండేల మహేందర్ పార్టీలో చేరారు.

'రాముడి పేరుతో ఓట్లడగడం సరికాదు'

భీమదేవరపల్లి, ఏప్రిల్ 30 : బీజేపీ నేతలు రాముడి పేరు చెప్పి ఓట్లడగడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మంగళవారం ముల్కనూరులో కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీకి ఎన్నికల్లో 400సీట్లు వస్తే రిజర్వేషన్లు మార్చుతామని చెబుతోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు పన్నాగం పన్నుతున్నదని మండిపడ్డారు. కార్యక్రమంలో కోడూరి సరోజన, కేతిరి లక్ష్మారెడ్డి, చిట్టంపల్లి అయిలయ్య, చంద్రశేఖర్‌గుప్తా, ఊసకోయిల ప్రకాశ్ పాల్గొన్నారు.

ఎంజీఎం ఏడీ సరెండర్

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 30: వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) ఎస్ లక్ష్మీరాజంను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డీహెచ్)కు సరెండర్ చేశారు. సదరు అధికారిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సరెండర్ చేసినట్లు తెలుస్తున్నది. ఇతడు 12 ఏళ్ల నుంచి ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే, రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశానుసారం ఎంజీఎం నుంచి మంగళవారం రిలీవ్ చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ వలుపదాసు చంద్రశేఖర్ తెలిపారు.

'పది' ఫలితాల్లో హనుమకొండ పదో స్థానం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో హనుమకొండ జిల్లా రాష్ట్రంలో 10వ స్థానం నిలిచింది. ఫలితాల్లో అమ్మాయిలే పైచేయి సాధించారు. జిల్లా వ్యాప్తంగా బాలురు 6,401, గర్ల్స్ 5,631 మొత్తం 12,032 మందికిగాను బాలురు 6,395, బాలికలు 5,625 మంది పరీక్ష రాశారని, ఇందులో బాలురు 6,074, బాలికలు 5,464, మొత్తం 11538(95.99 శాతం) మంది ఉత్తీర్ణత సాధించినట్లు డీఈవో అబ్దుల్ హై తెలిపారు. బాలురు 94.98, గర్ల్స్ 97.14 ఉత్తీర్ణత సాధించారు. ఈ సంవత్సరం 65 ప్రభుత్వ స్కూళ్లు, 86 ప్రైవేట్ స్కూళ్లు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని, దామెర మండలం 98.40శాతంతో మొదటిస్థానం, కమలాపూర్ 89.58 శాతంతో చివరిస్థానంలో నిలిచినట్లు చెప్పారు. 316 ప